పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ప్రతిభతో ఇన్నోవేటర్లుగా రాణించాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, జూలై 28 (నమస్తే తెలంగాణ) : ప్రతిభతో ఇన్నోవేటర్లుగా రాణించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇన్నోవేటర్ కో ఆర్డినేటర్ కల్యాణి ఆధ్వర్యంలో ఇన్నోవేటర్ ప్రచార పోస్టర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మున్సిపల్ కౌన్సిలర్ దయాకర్, బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, ఉల్లెంగుల సందీప్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఇన్నోవేటర్ కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న ప్రచార కార్యక్రమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. చదువుతో సంబంధం లేకుండా తెలివితేటలు ప్రాతిపదికగా సృజనాత్మకతతో కొత్త అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు ఇన్నోవేటర్ ఆవిష్కృతులుగా పేరొందాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించే అంశాలు జిల్లా కీర్తి దేశవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు.

శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న జర్నలిస్టులు

త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

జనగామ, జూలై 28 (నమస్తే తెలంగాణ) : జర్నలిస్టులు నిత్య విద్యార్థులని, త్వరలో జనగామలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న ఆయనకు జనగామలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల భిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నర్మెట, జూలై 28: మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం కనకయ్య ఈనెల 24న ఆకస్మికంగా మృతిచెందాడు. ఈ నేపథ్యంలో 1991లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతుగా రూ.50వేలను ఆర్థికసాయంగా అందించారు. కనకయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బత్తుల నరేందర్, పాతూరి ఆంజనేయులు, ఎలగొండ రవి, కన్నెబోయిన రామకృష్ణ, తాండ్ర వీరారెడ్డి, మూల కర్ణాకర్, ప్రజ్ఞాపురం శ్రీనివాస్, ఎసర్ల కనుకయ్య, అంకోజు బ్రహ్మాచారి, బూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథుల కృష్ణమూర్తి, భైరగోని చంద్రమౌళి పాల్గొన్నారు.

చెట్టును నరికిన వ్యక్తిపై కేసు

బచ్చన్నపేట, జూలై 28 : మండలంలోని పోచన్నపేట శివారు కాశీనగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా చెట్టును నరికిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ పొన్న శ్రీశైలం అ న్నారు. ఆదివారం ఆయన విలేకరుల తో మాట్లాడారు. దీనిపై ఆటవీశాఖ అధికారులకు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు. అనుమతులు లేకుండా రోడ్ల వెంట ఉన్న చెట్లను ఎవరైనా నరికితే చర్యలు తీసుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

గొడుగుల పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 28 : డివిజన్ కేంద్రానికి చెందిన కొలిపాక సతీశ్ తన కూతురు వర్షిణి జన్మదినం సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఆదివారం గొడుగులు పంపిణీ చేశారు. సతీశ్ మాట్లాడుతూ తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా యాచకులకు బట్టలు, అన్నదానం చేయడంతో పాటు మొక్కలు నాటిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జీపీ జూనియర్ అసిస్టెంట్ మంజుల, మాజీ వార్డు మెంబర్ కొలిపాక వేణు, జానీ, ఈశ్వర్ ప్రసాద్, చింత వినయ్, కుంభం రాజు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్యపై సర్కారు పునరాలోచించాలి

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

జనగామలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

జనగామ, జూలై 28 (నమస్తే తెలంగాణ) : అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ ప్రైమరీ)పై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 3వ తరగతి వరకు తరగతులు నిర్వహించాలనే నిర్ణయం సరైంది కాదని, దీనిపై మరోసారి ప్రభు త్వం ఆలోచించాలని కోరారు. ప్రాథమిక విద్య బలోపేతానికి పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించి ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలంటే ప్రస్తుత ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, ప్రధానోపాధ్యాయుడితోపాటు ఉపాధ్యాయుల సంఖ్య పెంచి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. పట్టణాల్లో అదనంగా పాఠశాలలను ప్రారంభించాలని, ఎంతోమంది పోస్టుల్లో డైట్ అధ్యాపకుల ను నియమించాలని నర్సిరెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో ఇంకా నిధులు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. పాఠశాలలు ఉంటేనే మనం ఉంటామనే విషయాన్ని గుర్తించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. జిల్లా కార్యదర్శి జీ కృష్ణ, బచ్చన్నపేట మండల కార్యదర్శి కనకయ్య, నర్మెట, లింగాలఘనపురం మండలాల అధ్యక్షులు ఆగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై కుమార్‌గౌడ్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుమార్‌గౌడ్

రఘునాథపల్లి, జూలై 28: గ్రామాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి చేయూతనందించేలా కృషి చేస్తామని తెలిపారు. తద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పోగుల సారంగపాణి, జిల్లా అధ్యక్షుడిగా ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పెండ్లి మల్లారెడ్డి, రాజ్‌కుమార్, మోహన్‌రావు, రాజన్నయాదవ్, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా తోట కూరి గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా టీ వెంకటేశ్వర్లు, కుమార్, పీ మానిక, సందీప్, సురేశ్, కోశాధికారిగా ఉప్పల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ గౌడ్, ఆస్లాంపాషా, మహేశ్, సురేందర్, రమేశ్‌గౌడ్, శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు.

మసీదు కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్ ఖాదర్

జనగామ, జూలై 28 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ మసీద్ కమిటీకి ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, మహ్మద్ గౌస్ మొహియుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ నూతన అధ్యక్షుడిగా మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ షరీఫ్, కోశాధికారిగా మహ్మద్, మీరాజ్ బాబా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎండీ దస్తగిరి, ఎస్‌కే తాజోద్దీన్, జహీర్ అహ్మద్, బాబర్, హమీద్, జమాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నర్మెట, జూలై 28 : హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో వచ్చే నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు రమేశ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలు, గిరిజనులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌నాయక్, సుమన్, బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు, నాయకులు రమేశ్‌నాయక్, తిరుపతి, కిష్టయ్య, శంకర్‌నాయక్, యాకూబ్, రవీందర్, తిరుపతి, అనిల్, మధు పాల్గొన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న చిందు కళాకారుడు గడ్డం సమ్మయ్య

నాకు గుర్తింపు తెచ్చిన అప్పిరెడ్డిపల్లికి రుణపడి ఉంటా

దేవరుప్పుల, జూలై 28 : తాను పుట్టిన అప్పిరెడ్డిపల్లికి రుణపడి ఉంటానని పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అన్నారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. తనకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది చిందు యక్షగానమైతే, గ్రామం పెంచి పోషించిందన్నారు. స్థానికంగా ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్లకు సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. కాగా జనగామకు చెందిన ఆదిత్య దవాఖాన సౌజన్యంతో శిబిరం ఏర్పాటుచేయగా వైద్యులు గౌతమ్‌రెడ్డి, సృజన్, మాచర్ల భిక్షపతి పాల్గొన్నారు. అనంతరం వైద్య నిపుణులను గడ్డం సమ్మయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, ఎస్ఎంసీ చైర్మన్ లోనె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సైదులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎర్రబెల్లి

పాలకుర్తి, జూలై 28: కార్యకర్తలకు అండగా ఉంటానని, వారి కష్టసుఖాల్లో భాగస్వామి అవుతానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మంచుప్పలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుడుగుండ్ల ఉపేందర్ తమ్ముడు సైదులు ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం ఎర్రబెల్లి పరామర్శించారు. దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, నాయకులు పబ్బతి వెంకట్‌రెడ్డి, కే వెంకటయ్య, జే అంజయ్య పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని గొల్లపల్లికి తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు జక్కి నర్సయ్య ఆనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల దవాఖానలో చికిత్స పొంది ఇంటికి రాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. సింగరాజుపల్లిలో మాజీ ఉపసర్పంచ్ కొండా చిన బుచ్చిరెడ్డి తల్లి లక్ష్మమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎర్రబెల్లి వెంట మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, నాయకులుల సుందర్, సోమరాజ్, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, తీగల సత్యనారాయణ, ఎల్లప్ప, పద్మయ్యగౌడ్ ఉన్నారు.

రోడ్డు మరమ్మతులకు చేయూత

నిర్వాహకులకు విరాళాన్ని ఇస్తున్న చిట్ల ఉపేందర్‌రెడ్డి

లింగాలఘనపురం, జూలై 28 : మండలంలోని నెల్లుట్లలో రహదారి అధ్వానంగా ఉండడంతో మరమ్మతుల కోసం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి ఆదివారం రూ.21వేలు విరాళంగా అందించారు. రైతులు వ్యవసాయ క్షేత్రాలకు, ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలకు, గ్రామ దేవతల ఆలయాలకు వెళ్లాలన్నా ప్రధాన రహదారి మధ్యలో పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయాల్సి ఉంది. బోనాల పండుగ సమీపిస్తుండడంతో ముందస్తుగా మరమ్మతులు చేపట్టాలనే ధ్యేయంతో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి నిర్వాహకులకు రూ.21 వేలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మురాజుల కొమురయ్య, దామెర మల్లేశం, గణేశ్, సతీశ్, సిద్ధులు, నరేశ్ పాల్గొన్నారు.

నల్ల పోచమ్మకు ఘనంగా పూజలు

శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

దేవరుప్పుల, జూలై 28: హైదరాబాద్‌లోని మల్లాపూర్ నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం నిర్వహించగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్– రమాదేవి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ దంపతులను ఆలయ నిర్వాహకులు సత్కరించారు.

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్సీ మల్లన్నకు మొక్కను అందజేస్తున్న సందీప్‌కుమార్

బచ్చన్నపేట, జూలై 28 : చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు మచ్చ సందీప్‌కుమార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ మల్లన్నను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీని కలిసి సమస్యలను వివరించారు. త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా చేనేత కార్మికులను ఆదుకోవాలని సందీప్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. నేతన్నలకు బీమా పథకాన్ని కొనసాగించాలని, 70 ఏళ్లు నిండిన వారికే కాకుండా మృతి చెందిన కార్మికులకు బీమా వర్తింప జేయాలన్నారు. కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా నేత కార్మికులు తయారు చేసిన పట్టు చీరలను లబ్దిదారులకు కానుకగా ఇవ్వాలన్నారు. దీనిపై శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని సందీప్ కుమార్ వివరించారు.

తెలంగాణ కళావేదిక జిల్లా కన్వీనర్‌గా శివాజీ

శివాజీ

రఘునాథపల్లి, జూలై 28: మండలంలోని కోమల్లకు చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు గజవెల్లి శివాజీని తెలంగాణ కళావేదిక జిల్లా కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిణ్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడు గుగ్గిల ఎల్లయ్య చేతులమీదుగా శివాజీ నియమాక పత్రాన్ని అందుకున్నారు. శివాజీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాకారులు అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని శివాజీ అన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

బచ్చన్నపేట, జూలై 28 : ఎరుకల(ఎస్టీ) సంఘాన్ని బలోపేతం చేయడంతోపాటు సభ్యుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మనుపాటి యాదగిరి (నర్సింహులు) అన్నారు. ఆదివారం సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. యాదగిరి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎస్టీ సంఘాన్ని పటిష్టం చేస్తామన్నారు. సంఘం ప్రతినిధులు, నాయకులతో కలిసి ముందుకు సాగుతానని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, యూత్ అధ్యక్షుడు రామగళ్ల సంతోష్, నాయకులు బెజగం నరేశ్, కుండి సిద్దులు, గాదెపాక వెంకటనర్సయ్య, అంజన్‌కుమార్, సాయి, వేముల శివ, భాను పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి

మల్లారెడ్డి

లింగాలఘనపురం, జూలై 28 : కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, లింగాలఘనపురం మండల అధ్యక్షుడిగా బండ్లగూడేనికి చెందిన పోరెడ్డి మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం రఘునాథపల్లిలో జరిగిన సమావేశంలో మల్లారెడ్డిని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బండ శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శిగా తాటిపాముల రమేశ్, మండల ఉపాధ్యక్షులుగా ఏలె శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

'యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి'

జనగామ, జూలై 28 (నమస్తే తెలంగాణ) : యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థాగత ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎలా ఓటింగ్‌లో పాల్గొనాలో, అధిష్ఠాన సూచనలకు అనుగుణంగా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కృష్ణన్, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కర్క సంతోష్‌రెడ్డి, నాయకులు గంధమల్ల కమలాకర్, దాసరి శ్రీకాంత్, రాజేశ్, అనిల్, ప్రకాశ్, రవి, సన్నీ, దాసు, నారాయణ, వెంకట్ రాంరెడ్డి, పవన్‌రాజ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం

సిబ్బందిని సన్మానిస్తున్న ఏఎస్సై

జఫర్‌గఢ్, జూలై 28 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న సిబ్బందిని ఏఎస్సై వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఏఎస్సై రాజిరెడ్డి పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు, కానిస్టేబుళ్లలో యాదయ్య ట్రాఫిక్‌కు, కృష్ణంరాజు టాస్క్‌ఫోర్స్, వీరన్న సుబేదారి పీఎస్‌కు బదిలీ అయ్యారని తెలిపారు. బదిలీ అయిన వీరికి పాస్‌పోర్ట్ ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు.

నేడు బీఆర్ఎస్ మండల విస్తృత సమావేశం

పాలకుర్తి, జూలై 28: మండల కేంద్రంలో సోమేశ్వర ఫంక్షన్‌హాల్లో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరుకానున్నారని వివరించారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

బురదమయంగా దుర్గాకాలనీ రోడ్డు

- పట్టించుకోని అధికారులు
- నాటేసి కాలనీవాసుల నిరసన

బురద రోడ్డుపై నాటేస్తూ నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

జనగామ, జూలై 28 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న దుర్గా కాలనీ స్ట్రీట్ నంబర్–3 ప్రధాన రోడ్డు వర్షాలకు బురదమయమైంది. మోకాళ్ల లోతు బురదలో నిత్యం కుస్తీపాట్లు పడుతున్న కాలనీవాసులు కలెక్టర్ సారూ.. కమిషనర్ సారూ జర కాలనీ రోడ్డును పట్టించుకోండి .. అంటూ ఆదివారం బురదలో నాట్లు వేసిన నిరసన తెలిపారు. వేలాది రూపాయల పన్ను చెల్లిస్తున్నా తమ కాలనీకి కనీస సౌకర్యాలైన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదని, దీంతో చిన్న పాటి వర్షానికే కాలనీ ప్రధాన రహదారి బురదగుంటగా మారి కనీసం నడిచేందుకు వీలు లేకుండా మారిందని వాపోయారు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడు లేడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

'ఆరు గ్యారెంటీలతో మోసగించిన కాంగ్రెస్'

పాలకుర్తి, జూలై 28: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నేతలు అమలు చేయడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేర ప్రజలను కాంగ్రెస్ నేతలు మోసగించారని రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు.

పెట్రోల్ బంక్‌లో నగదు చోరీ

దేవరుప్పుల, జూలై 28: మండల కేంద్రంలోని జాతీయ రహదారిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి నగదు చోరీ చేశారు. రాత్రి ఒకటిన్నరకు ఆటోలో ఓ వ్యక్తి డీజిల్ కోసం వచ్చాడు. అక్కడ ఎవరూ కనిపించకపోవడంతో బంక్ క్యాబిన్‌లోకి వెళ్లగా సిబ్బంది ఇద్దరు గాఢ నిద్రలో ఉన్నారు. ఈ క్రమంలో టేబుల్ డ్రా తెరిచి అందులోని నగదు చోరీ చేసి పరారయ్యాడు. తెల్లవారుజామున గమనించిన సిబ్బంది అందులోని రూ.30వేల నగదు చోరీ జరిగినట్లు తెలుసుకున్నారు. దీనిపై బంక్ యజమాని రవీందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు.

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించం : ఎస్సై

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై సృజన్ కుమార్ →

దేవరుప్పుల, జూలై 28: చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లను ఆదివారం పోలీస్‌స్టేషన్ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అనుమానితులు కనిపించినా పోలీసుల దృష్టికి తేవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు తగ్